GLOBAL TELUGU CHRISTIAN MINISTRIES

# NEWS LETTER

For Private Circulation only

October - December 2016



రెవ. డా॥ లివింగ్‌స్టన్ గద్దె

ఫౌండర్ & ప్రెసిడెంట్ - జీటీసీయెం

## ప్రపంచ తెలుగు క్రైస్తవ సదస్సు - లండన్ (యు.కె.)

**28 - 30 అక్టోబరు 2016**

**(డబ్ల్యూటీసీయెస్ - లండన్ 2016 ప్రారంభ సమావేశానికి అపో॥ డా॥ లివింగ్‌స్టన్ గద్దె గారు సిద్ధ పర్చిన సందేశం)**

**అంశము :** పరిచారకుడు/దాసుడు/పరిచర్య చేయుటకు దాసుడుగా మార్చబడుట

**ధ్యాన వాక్యము :** మత్తయి 20:28 – "... మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును అనేకులకు ప్రతిగా విమోచన క్రయ ధనముగా తన ప్రాణమునిచ్చుటకును వచ్చెనని చెప్పెను".

**మనము మనస్కరించవలసిన విషయము :** 1 పేతురు 2:21 – "క్రీస్తు కూడా మీ కొరకు బాధపడి మీరు తన అడుగు జాడలయందు నడుచుకొనునట్లుగా మీకు మాదిరి యుంచిపోయెను." మనమందరము క్రీస్తు నడచిన అడుగులలో నడవవలయునన్న మనము ఆయనపై లక్ష్యముంచవలయును, ఆయనపై మన దృష్టియుంచవలయును.

### క్రీస్తు ఈ లోకములోనికి వచ్చినది

**1. మధ్యవర్తిగా / సమాధాన కర్తగా:** 1 తిమోతి 2:5-6 – "దేవుడు ఒక్కడే దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే: ఆయన క్రీస్తుయేసను నరుడు. ఈయన అందరి కొరకు విమోచన క్రయధనముగా తన్నుతానే సమర్పించుకొనెను..."

ఆదాము అవిధేయత వలన దేవునికి మానవునికియున్న సత్సంబంధము బ్రద్ధలైపోయినది. బ్రద్ధలైన సందును పూడ్చుటకు, సందు మధ్యలో (in the gap) నిలుచటకు ఎవరైనాయున్నరా అని దేవుడు వెదకుచుండగా... హెబ్రీ 10:7 – "అప్పుడు నేను – గ్రంథపు చుట్టలో నన్ను గూర్చి వ్రాయబడిన ప్రకారము, దేవా నీ చిత్తము నెరవేర్చుటకు ఇదిగో నేను వచ్చియున్నానంటిని".

**జి.టి.సి.యం.కు దేవుడు ఇచ్చిన పిలుపు/పరిచర్య :** సార్వత్రిక సంఘములో సమాధాన పరిచర్య చేయుటకు, నెహెమ్యా ఏ విధముగా పగిలిపోయిన యెరూషలేము గోడలను తిరిగి కట్టుటకు, పగిలిన సందులను బాగు చేయుటకై రాజ దర్బారులో తనకున్న అంతస్తు తగ్గించుకొని, యెరూషలేములో నలిగిపోయిన వారిలో తన్ను తాను ఒకడుగా ఎంచుకొని దేవుని పట్టణమునకు భద్రత కలిగించినాడు. ఈనాడు సార్వత్రిక సంఘము, క్రీస్తు తన రక్తము ద్వారా సంపాదించిన సంఘము ఏ విధముగా సిద్ధాంత భేదములతోను ఎవరి చుట్టూ వారు గోడలను కట్టుకొనుచు సమాధాన సువార్తను ప్రకటించుచు, సమాధానము లేకున్న క్రైస్తవ ప్రపంచములో మరల ఆరోగ్యకరమైన పరిస్థితులను నెలకొల్పుటకు జి.టి.సి.యం. సంఘముల మధ్య సమాధాన పరిచర్య చేయుటకు పిలుపు / దర్శనము కలిగియున్నది. గనుక మనమందరము ఏక మనస్సు అనగా క్రీస్తుకు కలిగిన మనస్సు కలిగి ఒక్కదాని యందే మనస్సుంచి ఆయన అడుగు జాడలలో నడచుకొనుటకు ప్రోత్సహించబడినవారమై మనము సంఘముల మధ్య విభేదములు కల్పించువారము కాక లేక సంఘముయున్న స్థలములోనే మరియొక సంఘము స్థాపించి క్రీస్తు శరీరమును చీల్చుట జి.టి.సి.యం. పిలుపు కాదు. అనగా క్రొత్త సంఘములు స్థాపించుట జి.టి.సి.యం. పిలుపు కాదు గాని ఉన్న సంఘముల మధ్య సమాధానము నెలకొల్పి ఒకరిపై ఒకరు ఆనుకొని దేవుని రాజ్యమును కట్టుటకు తోడ్పడును.

**2. క్రీస్తు చూపించిన మాదిరి :** ఫిలిప్పీ 2:5-8 – "క్రీస్తు యేసునకు కలిగిన ఈ మనస్సు మీరును కలిగియుండుడి. ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపము ధరించుకొని తన్ను తానే రిక్తునిగా చేసికొనెను. మరియు, ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనపడి, మరణము పొందునంతగా అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై, తన్ను తాను తగ్గించుకొనెను."

A. తన్ను తాను తగ్గించుకొనెను : ఎవరును తనను బలవంతపర్చలేదు. తండ్రి చిత్తముచేయుటకు తన్ను తాను సమర్పించుకొనెను.

B. సమర్పణ : సర్వసారభౌముడు – ఆది సంభూతుడు – సృష్టికర్త అయినవాడు – దాసుని స్వరూపము ధరించినాడు.

C. మనుష్యుని పోలిక ధరించినాడు : మహిమను (గౌరవప్రతిష్టలు) విడచినాడు. పాపులలో ఒకడుగా ఎంచబడినాడు. మనవలె అన్ని విషయములలో శోధించబడినాడు – పాపము లేనివాడిగా ఉన్నాడు. పవిత్ర జీవితము జీవించినాడు.

D. **విధేయత :** సిలువ మరణము పొందునంతగా విధేయత. తండ్రి చిత్తమునకు సంపూర్ణ సమర్పణ. మనము వాక్యమునకు విధేయత చూపించుచు పరిచర్యను కొనసాగించవలయును.

E. **అణకువ / నమ్రత (humility) :** సర్వాధికారి సేవకుడుగా మారినాడు. సమస్త అధికారమును విడనాడి తన్ను తాను ఖాళీ చేసుకొనినాడు.

F. **మంచి గృహనిర్వాహకుడు :** మోషే దేవుని యిల్లంతటిలో దాసుడుగా నమ్మకముగా యున్నాడు. ఈయన అయితే కుమారుడుగా అన్నింటిలో నమ్మకముగా యున్నాడు. జి.టి.సి.యం. సభ్యులముగా మనకిచ్చిన పిలుపులో నమ్మకముగా పనిచేయవలసియున్నాము. నమ్మకమైన గృహ నిర్వాహకులుగా ఉండవలెను.

G. **మన కొఱకు బీదవాడైనాడు :** 11 కొరింథీ 8:9 – "... ఆయన ధనవంతుడై యుండియు మీరు తన దారిద్ర్యము వలన ధనవంతులు కావలెనని, మీ నిమిత్తము దరిద్రుడాయెను". మత్తయి 8:20 – "నక్కలకు బొరియలును ఆకాశ పక్షులకు నివాసములును కలవు గాని మనుష్యకుమారునికి తలవాల్చుకొనుటకైనను స్థలము లేదని అతనితో చెప్పెను"

ప్రియులారా, క్రీస్తు చూపించిన మాదిరి. మన కొరకు సమస్తమును సమర్పించినాడు. క్రీస్తు సేవకు పిలువబడిన మనమును, మనకున్న సమస్తము అనగా మన సమయము, మన ధనము, శరీరమును సంపూర్ణముగా సమర్పించి మన త్యాగ జీవితము వలన అనేకులకు ఆశీర్వాదకరముగా ఉండవలెను. రోమా 12:1 – "సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడి..."

పౌలు తన చేతులతో పని చేయుచు, అనేక శ్రమలను పొంది తనకు అప్పగింపబడిన గృహనిర్వాకత్వము – సువార్తను ప్రకటించుట – ఉచితముగా. తన ప్రాణమును తనకెంత మాత్రమును ప్రియమైనదిగా ఎంచుకొనక – నా పరుగును తుదముట్టించినాను – నన్ను పోలినడుచుకొనుడి. నేను క్రీస్తుని పోలి నడుచు చున్నానని సవాలు పలికినాడు.

జి.టి.సి.యం. సదస్సులకు హాజరగుచున్న మనమందరము క్రీస్తుకు కలిగిన మనస్సు కలవారమై తాను నడచిన అడుగు జాడలలో నడవవలసివారమై ఉండుటకు ప్రోత్సహింపబడుచున్నాము. క్రీస్తు నడచిన మార్గము – సిలువ మార్గము.

లూకా 9:29 – "... ఎవడైనను నన్ను వెంబడింపగోరిన యెడల తన్నుతాను ఉపేక్షించుకొని, ప్రతి దినము తన సిలువ నెత్తుకొని నన్ను వెంబడింపవలయును."

**సిలువ అనగా :** ఆయన కొరకు దూషింపబడుట, తృణీకరింపబడుట, ద్వేషింపబడుట, శ్రమలు పడుట.

తెలుగువారముగా పాశ్చాత్య వనరుల కొరకు ఎదురు చూడక దేవుడు మనకిచ్చిన వనరులతో ప్రపంచ సువార్తీకరణకు మన వంతు మనము చేయుటకు ప్రోత్సహించుకొనవలసియున్నాము. త్యాగ సహితమైన సేవ కొన సాగించవలయును. ప్రపంచమంతట చెదరియున్న మనమందరము ఎక్కడ యున్నవారము అక్కడ సువార్తను ప్రకటించవలసియున్నాము. దేవుడు మనలను ఏ స్థితిలో ఉంచియున్నాడో ఆ స్థలములో ప్రభువుకు సాక్షులుగా ఉండవలయును ప్రస్తుత కాలము ప్రపంచము అన్ని దేశములలో సువార్తకు, సువార్తికులకు ద్వారములు మూయబడినవి గాని, ఆర్థికముగా ద్వారములు తెరువబడినవి. తెలుగు క్రైస్తవులమైన మనమందరము ఆయా దేశములలో వ్యాపించియున్నాము. ధనము సంపాదించుకొనుటకు గాక మనము ఆత్మీయముగా మేలుకొనవలసిన వారముగా నున్నాము. ప్రభువు బోధించినది మొదట నా నీతిని రాజ్యమును వెదుకుము అప్పుడు మీకేమి కావలయునో మీకనుగ్రహింపబడును. కనుక మనము మొదట ఆయన కార్యము చేసిన యెడల అనగా 'సర్వలోకమునకు పోయి సర్వసృష్టికి సువార్త ప్రకటించుడి' అను కార్యము చేసిన యెడల దేవుడు మన ప్రతి అవసరము తీర్చును. మీరు లోకమునకు వెలుగైయున్నారు. మీ సత్కార్యముల వలన మీ పరలోకమందున్న తండ్రి మహిమ పర్చబడుచున్నాడు అని క్రీస్తు బోధించినాడు. కనుక మనము సంపూర్ణముగా సేవకు సమర్పింపబడినవారము గాకపోయినను, ఎక్కడకు ఒక సువార్తికుడు వెళ్లి సువార్త ప్రకటింపలేదో ఆ స్థలములో దేవుడు నిన్ను ఉంచియున్నాడు. కనుక నీ ప్రవర్తన, నమ్మకత్వము, యదార్థ జీవితము ద్వారా నీలో నున్న క్రీస్తును నీ చుట్టునున్నవారు చూడగలరు. అనగా మనము క్రీస్తు స్వరూపములోనికి మార్చబడవలెను. క్రీస్తు మనసు గలిగి నడుచుకొనవలయును. జి.టి.సి.యం. అనగా నీవు నేనే. సంఘములు అనేకమైన వివాదములతో వేరైపోవుచుండగా వాటిమధ్య నిలువబడి క్రీస్తు శరీరము ఒక్కటేనని సమాధాన పరిచర్య చేయవలయును. పగిలిపోయిన ప్రపంచమును, సంఘములను, కుటుంబములను మరియు మనుష్యుల జీవితములు ప్రభువు రాకడ కొరకు మరల కట్టుటకు ప్రభువు జి.టి.సి.యం.కు తన మనసిచ్చి ఫలభరితము చేయను గాక. ఆమెన్



# SERVANTHOOD:
# A CALL AND A CHALLENGE TO SERVE



*- Dr. Joseph Paturi*
*Co-Founder & Vice President, GTCM*

**TEXT:** *"Even as the Son of man came not to be ministered unto, but to minister and to give his life a ransom for many" Matthew 20:28*

The term "Servant" is understood in different contexts in different ways because it has different connotations. In the Indian socio-cultural context, the word 'Servant' denotes menial work, labor or something inferior, low, etc. On the other hand, in the Indian governmental circles, the same word, 'Servant', is understood in terms of authority, power and control. Interestingly, in the Holy Bible, which is the inspired, inerrant, eternal Word of God, the word, 'Servant' signifies a total antithesis of what the world believes and practices.

Jesus is the master teacher on how to be a servant. He is the teaching template, the personification of a perfect servant and the paragon of servant-hood. Jesus' model of service is not with a crown and a scepter, but by a towel and a basin. He is the embodiment and the epitome of servant-hood.

Serving like Jesus involves the alignment of four domains: The Heart, The Head, The Hands and The Habits. The motivation of the heart and the service perspective of the head form the internal domains, while public act of service by hands and the routine nature of serving habits form the external domains in the life of a godly servant.

When all these four domains are well aligned, extraordinary levels of loyalty, trust, and productivity will be the sure outcome in any organization. The love that is generated by the Holy Spirit in our heart is reflected as a lifestyle of service. This is exactly what we want to see in every ministry that we are involved in. It is then; our ministry will be more effective and efficient, wherever God has placed us.

We see in Luke 19: 10 "For the Son of man is come to seek and to save that which was lost". Our Lord's entire life was driven by this purpose statement. This is His mission statement. Jesus did not come to be served, but to serve. He gave himself away on behalf of others. His example displayed a simple but profound truth: It is not about how far we advance ourselves, but how far we can advance others for the Kingdom purposes.

In His incarnation, the deity invaded humanity, the royalty invaded poverty of this earth, the transcendent God became immanent, the invisible God became visible, and the infinite God came into this finite sphere of space and time. He left the adoration of heaven and came for the agony of this earth, He left the beauty of heaven and came for the brutality of this earth, He left the crowns of heaven and came for the crucifixion of this earth, He left the delights of heaven and came for the degradation of this earth, He left the exaltation of heaven and came for the execution of this earth, He left the fellowship of heaven and came for the floggings of this earth and He left the glory of heaven and came for the ghastliness of the earth - to provide redemption for humanity.

The Sovereign became a Servant to seek and save us. This is the kind of love you and I must show as servants of Jesus Christ, serving His Churches and serving His children.

Let each one of us embrace and pattern ourselves after the archetype of servant-hood demonstrated by our Lord & Savior Jesus Christ. May we understand our heavenly, holy, high, supernatural, irrevocable, divine call of God to be a servant in His ministry!

# క్రిస్మస్ క్లైమేక్స్

- ప్రియనాథ్ రూఫస్

*"ఏలయనగా మనకు శిశువు పుట్టెను,... ఆయన భుజము మీద రాజ్యభారముండును". యెషయా 9:6*

క్రీస్తు పుట్టాడని సంతోషం. క్రిస్మస్ పండగని ఆనందం. చర్చ్ ప్రోగ్రామ్స్ కొరకు డైలీ రిహార్సల్స్. హౌస్ డెకరేషన్ కొరకూ, క్రొత్త బట్టల కొరకూ, పిండివంటల కొరకూ, గ్రీటింగ్ కార్డ్స్ కొరకూ, క్రిస్మస్ కేరల్స్ విజిట్స్ కొరకూ ప్రిపరేషన్. విపరీతమైన ఉద్వేగం. ఇది ప్రతి క్రైస్తవుని, ప్రతి సంఘం అనుభవం. అంతమాత్రాన ఒక వేళ ఇదే క్రిస్మస్ అనుకొంటే మాత్రం ఈ హడావుడి అంతా క్రైస్తవ చిన్న పిల్లలకూ, చిన్న పిల్లల్లాంటి క్రైస్తవులకూ అని గమనిద్దాం. (చిన్నప్పుడు నా పరిస్థితీ  అలానే వుండేది). ఆ మధ్య క్రిస్మస్ సందేశం ఇమ్మని ఓ సంఘానికి ఆహ్వానించారు. సాయంత్రం ఆరు గంటలకల్లా అమాయకంగానే వెళ్లాను. చాలా హడావుడి జరిగింది. "ఫలానా ఫేమిలీ పాట పాడింది గనుక మా ఫేమిలీ కూడా పాడుతుంది.ఫలానా ఫేమిలీకన్నా మేం ముఖ్యులం గనుక మా ఫేమిలీ రెండు పాటలు పాడుతుంది" అనే తత్త్వం (అక్రైస్తవ క్రైస్తవ తత్త్వం) నాకర్థమైంది. రాత్రి పదకొండు ఇరవైకి ప్రసంగానికి సమయమిచ్చారు. ఆఫ్ కోర్స్, ప్రజలు వెళ్ళిపోయారనే వాస్తవం ప్రత్యేకంగా చెప్పఖ్ఖర్లేదు. పది నిమిషాల్లో ముగించి, నా దురదృష్టానికి వగచి, ఇంటికి చేరుకొన్నాను.

క్రిస్మస్ పుట్టింది బెత్లేహేములోనే. కానీ బెత్లేహేముకు పరిమితమైపోయే క్రిస్మస్ కొరకు కాదు. ' "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను," కాగా క్రీస్తును లోకులందరికొరకూ అనుగ్రహించెను'. ఇది క్రిస్మస్ అంతరార్థం. యేసే దేవుడని నీవు నమ్ముతోన్నావు, "ఆలాగున నమ్ముట మంచిదే; దయ్యములును నమ్మి వణకుచున్నవి." (యాకోబు2:19) మనం నమ్మే విధానానికీ, దయ్యం నమ్మే విధానానికీ మార్పు వుండాలని ఈ వాక్యం సూచిస్తోంది. మరో మాటలో చెప్పాలంటే దయ్యం నమ్మినట్లు మనం నమ్మకూడదు. తేడా ఏమిటి అంటే దయ్యం నమ్ముతాడు కానీ విధేయత చూపించడు. క్రిస్మస్ అయితే విధేయతను కోరుకొంటోందని దీని భావం. "ఆయన కిష్టులైన మనుష్యులకు భూమి మీద సమాధానము" (లూకా 2:14) అనే క్రిస్మస్ సందేశంలో ఇష్టులైన మనుష్యులు అంటే విధేయత చూపించే మనుష్యులు అని అర్థం చేసుకోవాలి. 'మా పాస్టర్ గారు చెప్పిందానికంతా సుమోటోగా విధేయత చూపిస్తోన్నానుగదా' అనే ధర్మ సందేహం నీకు రావచ్చు. విధేయత మొదటిగా దేవుని వాక్యానికి; రెండవదిగా పాస్టర్ గారి మాటకు. అంటే పాస్టర్ గారి మాటలు ఎంత సేపు వింటున్నావో దానికి పది రెట్లు వాక్యం చదవాలి. ఈ మధ్య హైదరాబాద్‌లో కొందరు సంఘ పెద్దలతో మాట్లాడుతోన్నాను. వారి సంఘం ఎంతగా అభివృద్ధి పథంలో పయనిస్తోందో ఏకరువు పెడుతోన్నారు. అభివృద్ధి అంటే వారి ఉద్దేశ్యంలో కేవలం "మెంబర్షిప్ నంబర్స్, బిల్డింగ్ ఎక్స్టెన్షన్స్, ఇంక్రీజ్డ్ కంఫర్ట్స్, ప్రతీ సంవత్సరం డేటు దాటకుండా ఉజ్జీవ కూటాలు, క్రిస్మస్ కాంపిటేషన్స్, ప్రైజులు & బేంక్ బేలెన్స్" అని నాకర్థమైంది. ఇదీ ప్రతి సంఘానికీ కావలసిందే. కానీ మత్తయి 5:20లో చెప్పినట్టు "శాస్త్రుల నీతి కంటెను పరిసయ్యుల నీతి కంటెను మీ నీతి అధికము కానియెడల మీరు పరలోక రాజ్యములో ప్రవేశించనేరరని మీతో చెప్పుచున్నాను" అనే మాటలు మనందరికీ, మన కార్యక్రమాలకూ అన్వయించుకోవాలి. అందుకే క్రిస్మస్ అంటే కేవలం హడావుడి మాత్రమే అనేది క్రైస్తవ చిన్న పిల్లలకూ, చిన్న పిల్లల్లాంటి క్రైస్తవులకూ అని ముందే చెప్పాను.

రెండు వేల యేళ్ళ క్రితం యేసుక్రీస్తు వచ్చింది రాజ్య పాలన నేర్పడం కొరకు. రాబోయేది రాజ్య పాలన చేయడం కొరకు. రాజ్యపాలన నేర్పడం సంఘంలో జరుగుతుంది. రాజ్యపాలన నేర్చుకొన్న సంఘం రాజుతో కలిసి భవిష్యత్తులో యేలుతుంది. సంఘంలో జరిగే రాజ్య పాలన భవిష్యత్తులో జరగబోయే రాజ్యపాలనకు మచ్చుతునక. దానియేలు దర్శనం దీన్ని తెలియజేస్తూ వుంది. "అయితే మహోన్నతుని పరిశుద్ధులే రాజ్యాధికారము నొందుదురు. వారు యుగయుగములు యుగాయుగాంతముల వరకు రాజ్యమేలెదురు". 7:18. రాజ్యపాలన "పరలోకమందున్న మా తండ్రీ, నీ నామము పరిశుద్ధ పరచబడును గాక; నీ రాజ్యము వచ్చు గాక; నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమి యందును నెరవేరునుగాక" (మత్తయి 6:9-10) అన్న బోధలో ఇమిడి వుంది. ఇది ప్రతి క్రైస్తవుని ఆకాంక్ష అయ్యుండాలి. ప్రభువు నేర్పిన ప్రార్థనలో మిగిలిని భాగం రాజ్య పాలనకు యోగ్యత సంపాదించుకొనే ప్రక్రియ. "నేను జయించి నా తండ్రితో కూడ ఆయన సింహాసనమునందు కూర్చుండియున్న ప్రకారము జయించు వానిని నాతొ కూడ నా సింహాసనమునందు కూర్చుండనిచ్చెదను" ప్రకటన 3:21. " ఈ మాట నమ్మదగినది, ఏదనగా మనమాయనతో కూడ చనిపోయిన వారమైతే ఆయనతో కూడ బ్రదుకుదుము. సహించిన వారమైతే ఆయనతో కూడ ఏలుదుము." 2 తిమోతి 2:11, 12. "పేతురు - ఇదిగో మేము సమస్తమును విడిచిపెట్టి నిన్ను వెంబడించితిమి గనుక మాకేమి దొరుకునని ఆయనను అడుగగా యేసు వారితో ఇట్లనెను - (ప్రపంచ) పునర్జననమందు మనుష్య కుమారుడు తన మహిమగల సింహాసనము మీద ఆసీనుడై యుండునపుడు నన్ను వెంబడించిన మీరును పండ్రెండు సింహాసనముల మీద ఆసీనులై ఇశ్రాయేలు పండ్రెండు గోత్రముల వారికి తీర్పు తీర్చుదురు." మత్తయి 19:27,28. ఈ వాక్య భాగాల్లో భవిష్యత్తు వివరించబడివుంది.

సిక్ ఇండస్ట్రీలో పెట్టుబడి ఎవరు పెడతారు మైండ్ సిక్‌గా వుంటే తప్పా! అలానే సంఘం సిక్ గా వుంటే దాని భవిష్యత్తు ఏమిటి? లీడర్స్ మైండ్‌లో సిక్నెస్ తగ్గితే సెన్సిబుల్ గా ఆలోచిస్తారు. సంఘాలు ఆరోగ్యంగా వుంటాయి. అంటే సంఘ నాయకుల్లో -

1. హెల్దీ క్రిస్టియన్ మైండ్ వుండాలి. దట్ మీన్స్ రక్షణ అనుభవం తప్పనిసరి. ఇది మొదటి మెట్టు గనుక!
2. పరిశుద్ధతను గూర్చి, దైవ నీతిని గూర్చి తపన వుండాలి. దీన్నే సేంక్టిఫికేషన్ అంటాము. సంఘాన్ని కమ్యూనిటీ క్లబ్‌గా ఎంత గొప్పగా డెవలప్ చేద్దామా అనే ఆలోచన కాదు. అంటే "మెంబర్షిప్ నంబర్స్, బిల్డింగ్ ఎక్స్టెన్షన్, ఇంక్రీజ్డ్ కంఫర్ట్స్, ప్రతీ సంవత్సరం డేటు దాటకుండా ఉజీవ కూటాలు, క్రీస్మస్ కాంపిటిషన్స్, ప్రైజులు & బేంక్ బేలెన్స్" గూర్చి వుండే ఆలోచన కంటే నాలుగు రెట్లు 1. తిమోతీ మొదటి పత్రిక మూడవ అధ్యాయం మొదటి పదమూడు వచనాలతో తనను తాను పోల్చి చూచుకోవాలి. 2. సంఘంలో విశ్వాసుల ఆత్మీయ ఎదుగుదల గూర్చి ఆలోచన కలిగివుండాలి. 3. క్రీస్తు ఆశలను గూర్చి, ఆయన ఆలోచనలను గూర్చి అవగాహన వుండాలి - ఆయన కోరినట్లే చేయాలనే ఇంగిత జ్ఞానం కలిగి వుండడానికి!

- ఇవన్నీ ఎప్పుడు జరుగుతాయంటే మన హృదయాలు బెత్లేహేములైనప్పుడే జరుగుతాయి. ఈ సంవత్సరం క్రిస్మస్ లో క్రీస్తు బెత్లేహేములో పుట్టాడని కాక (బెత్లేహేము మన వూరు కాదుగదా), నా హృదయంలో పుట్టాడనే పాట అనుభవ పూర్వకంగా పాడుకోగలిగితే మనం, మన సంఘాలూ ఆరోగ్యవంతంగా వుంటాయి. భవిష్యత్తును గూర్చి గొప్ప నిరీక్షణ కలిగి తగిన విధంగా ఆలోచించడం అలవర్చుకొంటాము. చిన్న పిల్లల్లాంటి క్రైస్తవ్యం నుండి ఎదుగుతాం. "నేను పిల్లవాడనై యున్నప్పుడు పిల్లవాని వలె మాటలాడితిని, పిల్లవానివలె తలంచితిని, పిల్లవానివలె యోచించితిని, ఇప్పుడు పెద్దవాడనై పిల్లవాని చేష్టలు మానివేసితిని (1కొరింథీ 13:11). భవిష్యత్తులో పరిపాలన చేయడానికనువుగా మన శరీరాలు పునరుత్థానం చెందుతాయి. క్రైస్తవ్యానికి క్లైమేక్స్ అయిన రేప్చర్‌లో సంఘాలు సంఘాలుగా పెద్ద పెద్ద యూనిట్లుగా పాల్గొంటాయి. ఇదే క్రిస్మస్ క్లైమేక్స్.

# డబ్ల్యూటీసీయెస్ - లండన్ 2016 రిపోర్ట్

డబ్ల్యూటీసీయెస్ - లండన్ 2016 ప్రసంగాంశం (థీమ్) **"సర్వెంట్ హుడ్ - ఏ కాల్ & ఏ ఛాలెంజ్ టు సర్వ్"**

వాక్యం: "ఆలాగే మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గానీ పరిచారము చేయుటకును అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము నిచ్చుటకును వచ్చెను."

ఇరవయ్యవ శతాబ్ద ప్రధమార్ధం వరకు ప్రపంచ చరిత్రను శాసించిన మహానగరం లండన్ నగరం. "అహ రహ తవ మాహ్వాన ప్రచారిత సునితవ ఉదార వాణి, హిందు భౌద్ధ శిక జైన పారశీక ముసల్మాని క్రిస్తాని; పూరబ పశ్చిమ ఆశే, తవ సింహాసన పాశే, హోయి హారా తవ గాధ" అని అశేష భారత జన గణ రవళిగా నీరాజనమందిన అధినాయక చక్రవర్తి సింహాసనాస్థలి మహోన్నత లండన్ మహా నగరం. ఇట్టి మహోజ్వల నగరంలో చరితా ఝరిగా, యావత్ప్రపంచ తెలుగు క్రైస్తవ కులానికి ధీరు నగ ధారిగా జీటీసీయెం వారందించిన అపూర్వ కానుక అక్టోబర్ 28 నుండి 30 వరకూ అద్భుతంగానూ, అట్టహాసంగానూ జరిగిన "వర్ల్డ్ తెలుగు క్రిస్టియన్ సమిట్ - లండన్ 2016".

ఈ డబ్ల్యూటీసీయెస్‌తో ముడివడిన మరో అపురూప చారిత్రక కార్యక్రమం లండన్ ఈస్ట్ హాం లో బేతేల్ మినిస్ట్రీస్ వారి తెలుగు క్రైస్తవ సంఘ సప్తమ వార్షికోత్సవం. ఇట్టి మహా చారిత్రక కార్యక్రమానికి జీటీసీయెంతో చేయి కలిపి లోకల్ హోస్ట్‌గా బీయెంటీసీ (బేతేల్ మినిస్ట్రీస్ తెలుగు చర్చ్) సారధ్యం వహించడం ఎంతో సబబుగానూ సమంజసంగానూ వుంది. ఈ మహత్తర సమావేశానికి మరో చారిత్రక సభాస్థలి లండన్ బార్కింగ్‌లో - 1983వ సంవత్సరం డిసెంబర్ 14వ తేదీన క్వీన్ ఎలిజబెత్ చే ప్రారంభం కాబడిన 'సెయింట్ బర్తలోమయి చర్చ్ & సెంటర్' వేదికగా (ఇదే బీయెంటీసీ వారు ఆరాధించుకొనే స్థలం) విలసిల్లింది. ఈ మహాసభలకు అమెరికా, ఆస్ట్రేలియా, కువైట్, యూ ఏ ఈ, మస్కట్, భారత్, ఇంగ్లండ్ దేశాలు ప్రాతినిధ్యం వహించాయి. ఆయా దేశాలనుండి వచ్చిన ప్రతినిధులు 28వ తేదీ ఉదయానికి లండన్ చేరుకొన్నారు. ప్రతినిధులందికీ రెండు హోటల్స్‌లో వసతి ఏర్పాటు చేయబడింది.

**మొదటి దినం అక్టోబర్ 28, 2016 శుక్రవారం:** సుమారు 250 మంది పాల్గొన్న ఈ కార్యక్రమం 28వ తేదీ సాయంత్రం ప్రారంభమై 30 వ తేదీ రాత్రికి ముగిసింది. మొదటి దినం ఆహ్వానితులకు లోకల్ కన్వీనర్ రెవరెండ్ (శ్రీమతి) సలోమి పాండి సాదర ఆహ్వానాన్ని పలికారు. వ్యక్తి ఉనికికన్నా దర్శన నెరవేర్పుకు ప్రాధాన్యత నిచ్చేవాడే నిజమైన దార్శనికుడు. ఎనభయ్యవ పడిలో, తన కలల సాకారాన్ని కన్నులారా వీక్షించి తన గుండెను కలలతో నింపిన దేవుని సుత్తించాలనే ఆశ హృదయం నిండా నిండి వున్నప్పటికీ దైవచిత్తాన్నే తన చిత్తంగా గుర్తించి ప్రారంభ సందేశాన్ని వాయిస్ మెయిల్లో పంపిన మన ప్రియతమ అధ్యక్షులు అపో. రెవ. డా. లివింగ్‌స్టన్ గద్దె గారు పంపిన సందేశ శుభాకాంక్షలను, ప్రార్ధనను డా.జోసఫ్ పాతూరి గారు స్పీకర్ సహాయంతో సభకు వినిపించడం ద్వారా లండన్‌లో ప్రపంచ తెలుగు క్రైస్తవ సమావేశ ప్రస్థానం ప్రారంభమైంది. మొదటి దిన కార్యక్రమానికి జీటీసీయెం ఎక్సెక్యుటివ్ డిరెక్టర్ రెవ. ప్రియనాథ్ రూఫస్ ఎంసీ (మాస్టర్ ఆఫ్ సెరిమోని) గా వ్యవహరించారు. ప్రారంభ సభకు ఆపరేషన్ మొబిలైజేషన్ వ్యవస్థాపకులు డా. జార్జ్ వెర్వర్ గారు ముఖ్య అతిధిగా రావడం ప్రపంచ వ్యాప్త తెలుగు క్రైస్తవ్యానికి ప్రత్యేకమైన బ్లెసింగ్ అని చెప్పక తప్పదు. డా. జార్జ్ వెర్వర్ గారికి రెవ. డా. జోసఫ్ పాతూరి గారు జీటీసీయెం తరపున జ్ఞాపికను బహూకరించి సత్కరించారు. ఇండియా మినిస్ట్రీ ఫోకస్ రెవ. ప్రియనాథ్ రూఫస్ గారు వివరించగా, జీటీసీయెం బోర్డ్ మెంబర్ రెవరెండ్. డా. బీసీ పాల్ గారు మొదటి దిన ప్రసంగాంశం (థీమ్) "Sovereign and Servant" (సార్వభౌముడు, సేవకుడు) అనే అంశంపై కీ నోట్ సందేశాన్నిచ్చారు. ఆస్ట్రేలియా నుండి వచ్చిన శ్రీ ఎడ్వర్డ్ ఆలూరి "ఫార్ ఈస్ట్ మినిస్ట్రీ ఫోకస్" రిపోర్ట్ ఇచ్చారు. జీటీసీయెం వైస్ ప్రెసిడెంట్ & వ్యవస్థాపక త్రయంలో ఒకరైన రెవరెండ్. డా. జోసఫ్ పాతూరి గారు డబ్ల్యూటీసీయెస్ - లండన్ 2016 సోవనియర్ ను రిలీజ్ చేశారు. జీటీసీయెం వ్యవస్థాపకులలో ఒకరైన డా. డేవిడ్ చిగురుపాటి గారి ప్రార్ధన, ఆశీర్వాదంతో నాటి సభ ముగిసింది.

**నోట్ :** జీటీసీయెం వ్యవస్థాపకులు, అధ్యక్షులు అపోస్తలులు లివింగ్‌స్టన్ గారికీ, వారి కువైట్ బృందానికి వీసా సకాలంలో లభించకపోవడం అందరికీ బాధను కలిగించింది. అధ్యక్షులు అపో. లివింగ్‌స్టన్ గారు రాలేకపోవడం ఈ సమావేశాలకు తీరని వెలితిని కలిగించిందని నాయకులూ, ప్రతినిధులూ ముక్తకంఠంతో తమ ఆవేదనను వ్యక్తపరిచారు.

**రెండవ దినం అక్టోబర్ 29, 2016 శనివారం:** ఉదయం 9 గంటలకు ప్రారంభమైన రెండవ దిన సమావేశం రాత్రి తొమ్మిది గంటల వరకూ కొనసాగింది. రెండవ దిన కార్యక్రమంలో ఎంసీ గా డా. జోసఫ్ పాతూరి గారు సారధ్యం వహించారు. యూ ఎస్ ఏ & కెనడా మినిస్ట్రీ ఫోకస్ డా. డేవిడ్ చిగురుపాటి గారు వివరించారు. ఇండియా పార్టిసిపేట్స్ లో ఒకరైన హైదరాబాదు ఎం.ఎల్.సీ శ్రీ రాజేశ్వర రావ్ గారు శుభాకాంక్షలు తెలియజేశారు. రెండవ దిన కాన్ఫరెన్స్ థీమ్ "Humility : The Mind of Christ" (దీనత్వము : క్రీస్తు మనస్సు) అనే అంశం మీద జీటీసీయెం కార్యదర్శి, కోశాధికారి రెవరెండ్. సుధాకర్ మొండితోక గారు అమూల్యమైన కీ నోట్ మెసేజ్ అందించారు. తదుపరి ఒమన్ నుండి వచ్చిన శ్రీ జయరాజు గారు "అరేబియన్ గల్ఫ్ మినిస్ట్రీ ఫోకస్" వివరించారు. యునైటెడ్ కింగ్ డం పార్టిసిపేంట్ శ్రీ వి. శ్యాం హైందవ మత నిష్ఠాగరిష్టత్వం నుండి ప్రభువునెలా తెలుసుకొన్నారో తమ అద్భుత సాక్ష్యాన్ని పంచుకొన్నారు. మధ్యాహ్నం సెషన్స్‌లో మొదటిగా స్పెషల్ ప్రెజెంటేషన్స్‌లో డా. సాం జార్జ్ గారు USA (Author of the Coconut Generetion) "Indian Christian Diaspora" గూర్చి మాట్లాడగా, జీటీసీయెం బోర్డ్ మెంబర్ శ్రీమతి ఉషా పాల్ (ఆరాధనా టీవీ ఎక్సెక్యుటివ్ డిరెక్టర్) "రోల్ ఆఫ్ టీవీ - మల్టీ మీడియా" ను గూర్చి వివరించారు. తర్వాత రెండు ట్రాక్స్ సెమినార్స్ జరిగాయి. మొదటి ట్రాక్ లో "ఫ్యామిలీ అండ్ రిలేషన్షిప్స్" అనే అంశం మీద డా. డానియెల్

పాల్, డా. సుశీలా పాతూరి (యు.కె.) ఒక సెమినార్ జరిపారు. డా. ఎన్.ఎల్. విక్టర్ (జీటీసీయెం బోర్డ్ మెంబర్) ఎంసీ గా వున్నారు. ఎవాంజలిజం & మిషన్స్ అనే సబ్జక్ట్ పై రెవ. ప్రియనాథ్ రూఫస్ గారు సెమినార్ జరపగా బ్రదర్ విలియం పీటర్ దిబ్బా గారు (యు.ఎస్.ఏ.) మాస్టర్ ఆఫ్ సెరిమొనీ గా నడిపించారు. మరో ట్రాక్ సెమినార్ "లైఫ్ గోల్స్ & పవర్ ఆఫ్ ప్రయారిటైజేషన్" అనే అంశం పై శ్రీ పాల్ కరుణ్ (యు.కె.) మాట్లాడగా రెవ. వి. జే. హెచ్. ఎస్. నెల్సన్ (హైదరాబాదు) ఎంసీ గా సెమినార్ నడిపించారు. ట్రాక్ 2లో "హెల్త్ & లైఫ్ స్టైల్" సెమినార్ రెవ. డా. జాన్ సుమిత్ర (యు.కె.) వక్త కాగా రెవ. పెర్సీ హైరమ్స్ (జీటీసీయెం ఇండియా నేషనల్ డిరెక్టర్ ఫర్ అడ్వాన్స్‌మెంట్) ఎంసీ నిర్వహించారు. "ఫెయిత్, ఫ్యామిలీ, వర్క్ & విట్నెస్" శ్రీ సునీల్ రాబర్ట్స్ ప్రసంగించారు. దీనికి ఎంసీ గా రెవ. స్టీవెన్ సామ్రాజ్ (యు.ఎస్.ఏ.) నడిపించారు. "ఏ వుమన్ ఆఫ్టర్ గాడ్స్ ఓన్ హార్ట్" అనే అంశం పై శ్రీమతి శాంతి సుధాకర్ మొండితోక, సిస్టర్ వీణా జెస్సీ (మద్రాస్) గార్లు వక్తలుగా మాట్లాడారు. ఈ సెమినార్ కు శ్రీమతి ఉషా పాల్ ఎంసీ గా వున్నారు. ఈ సెమినార్స్ పార్టిసిపేట్స్ అందర్లోనూ ఆలోచనలు రేకెత్తించి నూతన నిర్ణయాలు తీసుకొనే విధంగా సహకరించాయి. ఈలాంటి సెమినార్స్ ఆవశ్యకత మన సంఘాలకు ఎంతైనా వుందని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. ఆచార్య డా. ప్రేమానంద్ (పాలకొల్లు), శ్రీమతి మాధురి మరియన్ (ఒంగోలు), పాస్టర్ తిమోతి (కాకినాడ), పాస్టర్ జోనాథాన్ (నూజివీడు), శ్రీ ప్రభుదాస్ (హైదరాబాద్), శ్రీ మధు ప్రసాద్ (కువైట్) తదితరుల శ్రావ్యమైన గీతాలు అందరి హృదయాలనూ అలరించాయి. పాస్టర్ మరియన్, శ్రీమతి మాధురి మరియన్లు కంపోజ్ చేసిన థీమ్ సాంగ్ ఇండియా టీమ్ పాడింది. తదుపరి డబ్ల్యూటీసీఎస్ – లండన్ 2016 సర్టిఫికెట్స్ ప్రదానం డా. జోసఫ్ పాతూరి గారి హస్తాల మీదుగా జరిగింది. సాయంత్ర కార్యక్రమంలో డబ్ల్యూటీసీయెస్ – లండన్ 2016 లోకల్ కన్వీనర్స్ బేతేల్ మినిస్ట్రీస్ తెలుగు సంఘం – లండన్ వారి ఏడవ వార్షికోత్సవ వేడుకలు బహు ఆహ్లాదకరంగానూ, ఆస్వాదనీయంగానూ జరిగింది. ఈ కార్యక్రమానికి బీయెంటీసీ ఫౌండర్స్ రెవ. మిసెస్ సలోమి గారు, వారి భర్త శ్రీ సుకేష్ పాండి గార్లు మాస్టర్స్ ఆఫ్ సెరిమోని గా వ్యవహరించారు. బేతేల్ చర్చ్ క్వయిర్ శ్రీ ప్రవీణ్ & బృందము వారి సుమధుర సంగీత విభావరి తరువాత ఆ సంఘానికి చెందిన చిన్న బిడ్డలు చక్కటి కొరియోగ్రఫీ ప్రదర్శించారు. రెండవ దిన సమావేశానికి లండన్ ఈస్ట్ హామ్ మెంబర్ ఆఫ్ పార్లమెంట్ శ్రీ స్టీవెన్ టిమ్ విచ్చేసి సౌభ్రాతృత్వ శుభాభినందనలు అందించారు. ఈ సమావేశంలో బేతేల్ మినిస్ట్రీ వారు జీటీసీయెం నాయకులనూ, లోకల్ పాస్టర్లనూ, ఇంగ్లండ్‌లో ఆయా ప్రదేశాలనుండి విచ్చేసిన నాయకులనూ దుశ్శాలువా, మెమెంటోలతో గౌరవించారు. వేదిక మీదనున్న నాయకులందరూ బీయెంటీసీకి తమ శుభాలను తెలియజేశారు. పిదప బేతేల్ చర్చ్ మ్యూజిక్ టీం సుమధుర సంగీతాలాపనలు శ్రోతల మనస్సులను దోచుకొన్నాయి.

**మూడవ దినం అక్టోబర్ 30, 2016 ఆదివారం:** మూడవ దిన కార్యక్రమం మధ్యాహ్నం లంచ్ తర్వాత ప్రారంభమై రాత్రి వరకు కొనసాగింది. మూడవ దినం ఎంసీ గా డా. జోసఫ్ పాతూరి గారు కార్యక్రమాన్ని ముందుకు నడిపించారు. యు.ఎస్.ఏ నుండి వచ్చిన డా. రెజీ పాల్ గారు యూత్ మినిస్ట్రీ ఫోకస్ అందించారు. రెవ. జోయల్ మధు (మద్రాస్) గారు మూడవ దిన ప్రసంగాంశం "స్పిరిట్యువల్ డిసిప్లిన్స్: ఏ మీన్స్ ఆఫ్ గాడ్లి నెస్" అనే అంశంపై ప్రసంగించారు. ఆఫ్రికా మినిస్ట్రీ ఫోకస్ బోట్స్వానా, ఆస్ట్రేలియాలకు ప్రాతినిధ్యం వహించిన శ్రీ జయరాజారావ్ వివరించారు. శ్రీ భాస్కర్‌రావ్ (యు.కె.) సాక్ష్యం పంచుకొన్నారు. జీటీసీయెం ఫౌండర్, ప్రెసిడెంట్ అపో. రెవ. డా. లివింగ్‌స్టన్ గద్దె గారు గుంటూరులో జీటీసీయెంకూ, శ్రీమతి సుధా మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్‌కూ అత్యంత ఉదారతతో బహూకరించిన రెండున్నర ఎకరాల స్థలంలో భవన సముదాయ నిర్మాణ ఆవశ్యకతను డా. జోసఫ్ పాతూరి గారు వివరించి సభికులు కూడా తమ దాతృత్వాన్ని ప్రకటించి ఈ ప్రత్యేకమైన పరిచర్యలో పాలిభాగస్తులు కావాలని పిలుపునిచ్చారు. జీటీసీయెం బోర్డ్ మెంబర్, ఫండ్ రెయిజింగ్ కమిటీ చైర్మన్ డా. ఎన్.ఎల్. విక్టర్ గారు పార్టిసిపేంట్స్ ఏయే విధాలుగా సహకరించగలరో వివరించారు.

జీటీసీయెం కో ఫౌండర్, వైస్ ప్రెసిడెంట్ రెవ. డా. జోసఫ్ పాతూరి గారు డబ్ల్యూటీసీఎస్ – లండన్ 2016 కు తమ తుది పలుకులతో ముగింపు పలికారు. జీటీసీయెం సెక్రటరీ & ట్రెజరర్ రెవ. సుధాకర్ మొండితోక గారు వందన సమర్పణ చేశాక, జీటీసీయెం ఎక్సేక్యుటివ్ డిరెక్టర్ రెవ. ప్రియనాథ్ రూఫస్ గారు ప్రపంచ వ్యాప్తంగా తరలి వచ్చిన ప్రతినిధులతో "వర్ల్డ్ తెలుగు క్రిస్టియన్ సమిట్ – లండన్ 2016" డిక్లరేషన్ చదివించారు. జీటీసీయెం ఫౌండింగ్ ట్రయోలో ఒకరైన డా. డేవిడ్ చిగురుపాటి గారి ప్రార్థన దీవెనలతో మూడు దినాల డబ్ల్యూటీసీఎస్ – లండన్ 2016 కార్యక్రమానికి ముగింపు పలికారు. విచ్చేసిన వారి ఆత్మలకు దీవెనకరంగా, ఉద్వేగభరితంగా, ఉత్సవరాజితంగా జరిగి, అందరి ప్రశంసలూ అందుకొన్నదనే వాస్తవాన్ని 'జీటీసీయెం న్యూస్' పాఠక ప్రియులకు తెలియజేయడం నాకు ప్రభువిచ్చిన ఆధిక్యతగా భావిస్తూ ప్రభువును స్తుతిస్తూన్నాను; ప్రార్థించిన మీకు జీటీసీయెం నాయక త్రయం పక్షంగా నా వందన నందన సౌరభాలను అందిస్తోన్నాను. చివరిగా గ్రూప్ ఫోటోకు కూడా అవకాశం కలిగింది.

ఈ సమిట్ మూడు దినాల్లోనూ ఉదయం ఆరున్నర గంటలనుండి ఏడున్నర వరకు పర్సనల్ డివోషన్ కు అవకాశం కల్పించబడింది. ఓ ప్రక్క కార్యక్రమం జరుగుతూండగా బాలలకూ, యువతీ యువకులకూ మరో ప్రక్క సెషన్స్ ఏర్పాటు చేయడం జరిగింది. డబ్ల్యూటీసీఎస్ – లండన్ 2016 కార్యక్రమంలో సుమారు ఏభైమంది వేదిక మీద ఆయా పాత్రలను పోషించడం జరిగింది.

**నోట్:** ఆస్ట్రేలియా ప్రతినిధిత్రయం – శ్రీ ఎడ్వర్డ్ ఆలూరి, శ్రీ ఫిలిప్, శ్రీ జయరాజారావు లు నెక్స్ట్ ఇయర్ (2017) లో సిడ్నీ (ఆస్ట్రేలియా) లో జరగబోయే "డబ్ల్యూటీసీఎస్ – సిడ్నీ 2017" గూర్చి వారి నిర్ణయాన్ని తెలియజేసి అందరికీ సాదర ఆహ్వానాన్ని అందించారు. అలానే యు ఏ ఈ నుండి వచ్చిన శ్రీమతి సువర్ణ ప్రేమ్ కుమార్ వచ్చే ఆగస్టులో ( 2017) రస్ అల్ ఖైమా లో జరగబోయే గల్ఫ్ రీజనల్ కాన్ఫరెన్స్ కూ, ఒమన్ నుండి వచ్చిన శ్రీ జయరాజ్ 2018 లో మస్కట్ లో వారు జరప తలపెట్టిన రీజనల్ కాన్ఫరెన్స్ కొరకు ప్రార్థించాలనీ తప్పనిసరిగా రావాలనీ








# WTS LONDON 2016 PHOTOS





































ఆహ్వానించారు. మనకు ప్రభువు నేర్పిన విధంగా సెషన్స్ అన్నీ ప్రార్ధనతో ప్రారంభమై, ప్రార్ధన దీవెనలతో ముగిశాయి. ఈ ప్రార్ధనలో నడిపించిన వారు డా. ఆంధ్రూ (గుంటూరు ఏ. సి. కాలేజ్ పూర్వ ప్రిన్సిపాల్), డా. పురుషోత్తం (క్రిస్టియన్ ఎంప్లాయిస్ ప్రెసిడెంట్, హైదరాబాద్), రెవ. డా. వి.జే. హెచ్.ఎస్.నెల్సన్ (పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్, హైదరాబాద్), రెవ. మధు ప్రసాద్ (కువైట్) వున్నారు. ఈ సమిట్ అత్యంత ఫలభరితంగానూ, సంతృప్తికరంగానూ జరగడానికి మీయందరి ప్రార్ధనలతో పాటు లండన్ బేతేల్ మినిస్ట్రీస్ వారి పట్టుదల, సమర్పణ, త్యాగనిరతి శ్లాఘనీయమైందని చెప్పక తప్పదు. ఈ సంఘంలో కొద్దిమంది ఐక్యతతో కూడిన టీం వర్క్ బహు అరుదైనదని నేను కితాబివ్వగలను. అందరూ ఐటీ ఉద్యోగులైనప్పటికీ రెండు వారాలు పాటు తమ ఉద్యోగాలకూ, కుటుంబ బాధ్యతలకూ సెలవు పెట్టి శ్రమించి సమైక్య కృషిలో తమకు తామే సాటియని నిరూపించుకొన్నారు. ద్రవ్య వ్యయానికి వెనుకాడలేదు. చిన్న బిడ్డలు కూడా ఏక్టివ్‌గా పనిచేశారు.

భోజన, కాఫీ, టీ, ఫలాహారం, డ్రింకింగ్ వాటర్ సదుపాయాలకు ఏ విధమైన లోటూ రానీయలేదు. ఆయా దేశాలనుండి వచ్చిన డెలిగేట్స్‌ను ఎయిర్ పోర్ట్‌లోనే సాదరంగా ఆహ్వానించి ఇడ్లీ, మినపగారి, రెండు చట్నీలు, సాంబారుతో బ్రేక్ ఫాస్ట్ ఏర్పాటు చేశారు. ఎయిర్ పోర్ట్‌లో రిసీవ్ చేసుకొని హోటల్స్‌కి బస్‌లో తీసుకువెళ్ళడం, సదుపాయకరంగా ఎకామడేషన్ ఏర్పాటు చేయడం, ప్రతిరోజూ సమావేశాల వేన్యూకి బస్‌లో తీసుకువెళ్ళడం, అక్కడ బ్రేక్ ఫాస్ట్ - మొత్తమ్మీద ప్రతి ఏర్పాటులోనూ బీయెంటీసీ వారు తమదైన, అరుదైన ఆతిధ్య శైలిని కనుపరిచారు. ఎమర్జెన్సీ మెడికల్ అసిస్టెన్స్ కూడా కాన్ఫరెన్స్ హాల్ వద్దే ఏర్పాటు చేశారు. బీయెంటీసీ తెలుగు సంఘం సైజులో పెద్దది కాకపోయినా పెద్ద సంఘాలు చూపలేని ఆతిధ్య విలువలు వీరిలో కొట్టొచ్చినట్టు కనబడ్డాయి. ధనిక వర్గానికి సంబంధించిన సంఘం కాకపోయినా అంతియొకయ సంఘంలా, కొరింథు సంఘంలా ఆత్మీయతనూ, ప్రేమౌదార్యాలనూ ఈ సంఘం కనబరిచింది.

ఇంగ్లీషు దేశంలో బేతేల్ మినిస్ట్రీ వారి అచ్చ తెలుగు ప్రెయిజ్ & వర్షిప్ అద్భుతంగా వుంది. “ఏ దేశమేగినా ఎందు కాలిడినా పొగడరా నీ తెలుగు భూమి భారతిని” అన్నట్టు మన గెంటూ భాషా (తెలుగు భాష) సంస్కృతికి మనవారు బాడీ గార్డ్స్‌గా ప్రూవ్ చేసుకొన్నారు. వేరే దేశాల్లోలా కాకుండా ఇంగ్లండ్‌లో మన నెక్స్ జెన్ తెలుగు భాషకు దూరం కాలేదు. భేష్, బీ యెమ్ టీ సీ! “భళా, నమ్మకమైన మంచి దాసుడా, నీవు ఈ కొంచెములో నమ్మకముగా ఉంటివి, నిన్ను అనేకమైన వాటిమీద నియమించెదను, నీ యజమానుని సంతోషములో పాలుపొందుము:” (మత్తయి 25:21). హోటల్ లోనూ, సిటీ టూర్ లోనూ అనేక విధాల కృషి చేసిన బ్రదర్స్ జయరాజ్ (ఒమన్), మధు (కువైట్) లకు నా ప్రత్యేక వందనాలు తెలిజేస్తోన్నాను. అనేక ఏర్పాటుల్లోనూ, వీసా పేపర్స్ సబ్మిట్ చేసే ప్రక్రియలోనూ, ఫైల్సూ, బ్యాడ్జీలూ, పెన్నూ, ఫ్లెక్సీలు, మెమెంటోలూ, సోవనియర్ ప్రిపేర్ చేయడంలోనూ సంపూర్ణ సహకారాన్నందించి నాకు తోడ్పడిన జీటీసీయెం ఆఫీస్ మేనేజర్ శ్రీ బెంజమిన్ సామ్యుల్ కూ, ఆఫీస్ అసిస్టెంట్ శ్రీ ప్రకాష్ కూ నా ధన్యవాదాలూ, దీవెనలూ అందిస్తోన్నాను. కేవలం జీటీసీయెం న్యూస్ లెటర్ నోటిఫికేషన్‌కు స్పందించి సోవనీయర్ కు ఆర్టికల్స్ అందజేసిన రచయితలకు వందనాలు. సుమారు లక్షా పాతికవేల రూపాయాలకుంటే ఎక్కువ ఆర్ధిక భారాన్ని వహించి ఆయా దేశాలనుండి విచ్చేసిన ప్రతినిధులకు హేట్సాఫ్. ప్రతి ప్లానింగ్ లోనూ ముందుగానే శ్రమించి తమ లీడర్షిప్ ఎబిలిటీస్ తో నన్ను, లండన్ లోకల్ ఆర్గనైజర్స్ నూ నడిపించిన వైస్ ప్రెసిడెంట్ డా. పాతూరి గార్కి నిండు కృతజ్ఞతలు. మంచి సలహాలనిచ్చి ప్రోత్సహించిన శ్రేయోభిలాషులకు వందనాలు. రావాలని ఎంతో ఆశించినప్పటికీ వీసా సమస్యలను బట్టి, ద్రవ్యలేమిని బట్టి రాలేకపోయిన్నటికీ భారంతో ప్రార్ధించిన అనేక మంది సహోదరీ సహోదరులకు కృతజ్ఞతలు చెప్పుకొంటూ, వారికి మరోమారు ప్రభువు తప్పక అవకాశమివ్వాలని ఆశిస్తూ ప్రార్ధిస్తోన్నాను. లండన్ లోకల్ హోస్ట్స్ బ్రదర్ సుకేష్ పాండి, రెవరెండ్. శ్రీమతి సలోమి సుకేష్ లకూ, హృదయపూర్వకంగా వారితో సహకరించి కాన్ఫరెన్స్ దిగ్విజయంగా జరగడానికి దోహదపడిన బేతేల్ చర్చ్ యువ నాయకత్వానికీ నా మెండైన అభినందనలూ, ఆశీస్సులు తెలియజేస్తోన్నాను. నాతో కరస్పాండ్ చేస్తూ హోటల్ ఎరేజ్మెంట్స్‌లోనూ, ఎయిర్‌పోర్ట్ పికప్ & డ్రాప్‌లో చాలా శ్రమ తీసుకొని చాకచక్యంగా ఏర్పాట్లు చేసిన శ్రీ కరుణాకర్ (లండన్), గ్రౌండ్ ఎరేంజ్మెంట్స్ చేసిన లండన్ బేతేల్ చర్చ్ సభ్యులు శ్రీ రత్నాకర్, శ్రీ రమేష్, శ్రీ రవికోటి, శ్రీ సురేష్‌లకు నా ఆశీస్సులు. ఇంకా అనేక విధాలుగా ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ పనిచేసిన లండన్ బేతేల్ చర్చ్ సహోదరీ, సహోదరులకూ, చిన్న బిడ్డలకూ దీవెనలు. మరోసారి జీటీసీయెం పరిచర్య గూర్చి షేర్ చేసుకోడానికి అవకాశమిచ్చిన సహోదరీ సహోదరులకూ, సంఘాలకూ వందనాలు. అడగ్గానే ఆనందంతో పొల్లు పోకుండా ప్రోగ్రాం రికార్డ్ చేసి సహకరించిన బ్రదర్ ఏ.జే. సాల్మన్, విశాఖపట్నం గారికి కృతజ్ఞతలు.

తాము రాలేకపోయిన్నటికీ ప్రార్ధించి, శుభాలూ దీవెనలూ తెలియజేసీ, ప్రతిదినం వైస్ ప్రెసిడెంట్ గారికీ, నాకూ ఫోన్ చేసి ప్రోగ్రెస్ తెలుసుకొంటూ ఆర్ధిక సహకారాన్నందించిన మన నాయకులు అపో. రెవ. డా. లివింగ్‌స్టన్ గార్కి శత వందనాలు.

గతేడాది జెరూసలేం కాన్ఫరెన్స్‌లో మొగ్గదొడిగిన ఆలోచనను పన్నెండు నెలల్లో వికసింపజేసి వినూత్నసొబగును, సోయగాన్ని కూర్చి, పరలోకంలో సుగంధాలను విరజిమ్మ జేసిన దేవదేవునికి శతకోటి స్తుతి మాలికలు. గ్లోరీ టు గాడ్! **-రూఫస్**

నూతన సంవత్సరంలో మరోమారు కలసికొనే వరకు ఒకరినిమిత్తం ఒకరం ప్రార్ధించుకొందాం.
దేవుని కృప మీకు తోడైయుండి ఆశీర్వదించును గాక.
క్రీస్తులో మీ సహదాసుడు **ప్రియనాథ్ రూఫస్,** ఎక్సేక్యుటివ్ డైరెక్టర్

ఫోన్ : 09494908413, 09848978222 ఈ మెయిల్ : rufus1410@gmail.com
**జి.టి.సి.ఎం. అడ్రస్ :** 11-115, చాపరాల వారి వీధి, అశోక్ నగర్, విజయవాడ-520007. ఫోన్: 0866-2555687.
మేనేజర్: 098660 83001, ఆఫీస్ అసిస్టెంట్: 099087 87745.